సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 21


Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సోమవారం | 25 నవంబర్ | 2024 | పేజీలు : 6

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



సామూహికంగా పూజల నిర్వహణ












# లోక కల్యాణం కోసం
# మైస్పేస్‌లో సత్యదేవుని వ్రతం

మా కుటుంబం చల్లగా ఉండేలా చూడు తండ్రీ అని దేవుళ్లకు మొక్కుకోవడం సహజం. కానీ ఈ భూప్రపంచంలో విశాల విశ్వంలో నివసిస్తోన్న సమస్త మానవాళీ సుఖ సంతోషాలతో.. సిరిసం పదలతో హాయిగా తులతూగాలని దేవుడికి మొక్కుకోవడం అద్భుతం. హైదరాబాద్ బాచుపల్లిలోని ఏడీయార్ మైస్పేస్ మకుట లో నివసించే పలు కుటుంబాలు వినూత్నంగా ఆలోచిం చాయి. పాతిక కుటుంబాల వరకు కలిసి అందరూ ఒకే సారి సామూహికంగా లోకాన్ని చల్లగాచూసే సత్యదేవుని వ్రతానికి సిద్ధం అయ్యాయి. నవంబరు 24న ఆదివారం ఉదయం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించాయి. వేదపండితుల ఆధ్వర్యంలో ఈ కుటుంబాలన్నీ కలిసి భక్తి ప్రపత్తులతో ఈ వ్రత పూజ చేసుకున్నాయి. లోకంలో ఎక్కడా ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు కానీ..విపత్తులు కానీ..ప్రమాదాలు కానీ జరక్కుండా వేల కోట్ల జనాభాతో కూడిన వసుధైక కుటుంబాన్ని చల్లగా చూడు దేవుడా అని సత్యదేవుని కోరుకున్నారు. కరోనా వంటి మహమ్మారులు, సునామీ లాంటి భయానక జల ప్రళయాలు, అగ్ని పర్వతాల విస్ఫోటనలు, భూకం పాలు, సైక్లోన్లు వంటి వైపరీత్యాలనుండి ఈ భూలోకాన్ని కాపాడాలని దేవ దేవుని వేడుకున్నారు. సత్యనారాయణ వ్రతం చేసిన వారికి ఎంత పుణ్యం దక్కుతుందో వ్రతాన్ని చూసిన వారికి..వ్రత కథ విన్నవారికి అంతే పుణ్యం దక్కుతుందని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. మైస్పేస్ ప్రాంగణంలోని కుటుంబాల వారే కాదు పరిసర ప్రాంతాలు, బస్తీల నుండి భక్తులు ఈ సామూహిక



సత్యనారాయణ వ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ నిష్ఠగా సత్యదేవుని పూజించి తరించారు. అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా జీవించేలా చూడాలని మనసులోనే ప్రార్థించారు. ప్రపంచ మంతా పంట పొలాలు పచ్చదనంతో కళ కళ లాడాలని..ఎక్కడా ఆకలి కేక అన్నదే వినప డని సుభిక్ష లోకాన్ని మానవాళికి కానుకగా ఇవ్వాలని అర్థించారు. సకల జీవ రాశులనూ చల్లగా చూడాలని కోరుకున్నారు. ఒకే సారి ఎన్నో కుటుంబాలు వ్రతాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించడం తో మైస్పేస్ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక

## ఆధ్యాత్మిక వెల్లివిరిసిన మకుట ప్రాంగణం

శోభతో వెలిగిపోయింది. ప్రతీ హృదయం సత్యదేవుని స్మరణతో నిండిపోయింది. వ్రత కథ విన్న తర్వాత అందరూ తీర్థ ప్రసాదాలు తీసుకుని జన్మ ధన్యం అయ్యిందని ఆనందించారు. అనంతరం అందరికీ నిర్వాహకులు రుచికరమైన భోజనాలు వడ్డించారు. దేవుడి ఆశీస్సులు ఉండబట్టే తాము వ్రతం చేయగలిగామని నిర్వాహకులు అన్నారు. పూర్వ జన్మ సుకృతం ఉంటే కానీ సత్యనారాయణ వ్రతాన్ని చూసే అదృష్టం ఉండదని అది తమకు దక్కడం చాలా సంతోషంగా ఉందని వచ్చిన అతిథులు హర్షం వ్యక్తం చేశారు.

> విశ్వ మానవాళి సంక్షేమం కోసం
> సామూహిక రమా సహిత
> సత్యనారాయణ స్వామి వ్రతం
> సత్యదేవుని వ్రతంతో ఆధ్యాత్మిక
> కాంతులతో వెలిగిన మైస్పేస్
> మకుట ప్రాంగణం







అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405